# బంగారుపాళ్యం మండలంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛంద కార్యక్రమం

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్..**

**పర్యావరణ పరిరక్షణకు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్**



బంగారుపాళ్యం,ఏప్రిల్ 19 మనం న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం ఈ వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం ప్రధాన అంశంగా జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన వార్డు పరిధిలో కార్యక్రమాల నిర్వహణ చేపట్టారు..

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బంగారుపాలెం మండలం శనివారం పాలేరు గ్రామ పంచాయతీ లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ ప్రతిరోజు జరగాలి:జిల్లా కలెక్టర్ పాలేరు గ్రామపంచాయతీ లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ గ్రీన్ అంబాసిడర్లు లతో ముఖాముఖి జరిగింది.గ్రీన్ అంబాసిడర్లు జీతాల పెంపు,ఇన్సూరెన్స్ విషయమై కలెక్టర్ కు విన్నవించగా..ఏప్రిల్ 2025 నుండి 15 ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.6000,గ్రామపంచాయతీ సాధారణ నిధుల నుండి రూ.4000 మొత్తం రూ.10,000 గా చెల్లించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని,చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ద్వారా తయారయ్యే వర్మీ కంపోస్ట్ ను విక్రయించడం జరుగు తున్నదని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు కలెక్టర్ కువివరించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరగాలని, ఇన్సూరెన్స్ విషయంలో గ్రీన్ అంబాసిడర్ల అందరితో పంచాయతీ సెక్రెటరీ చర్చించి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతినెలా శుభ్రం చేయాలి: జిల్లా కలెక్టర్అనంతరం బంగారుపాలెం గ్రామపంచాయతీ పరిధిలో హై ప్లజర్ క్లీనింగ్ మిషన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసే విధానంనకు సంబంధించిన ప్రక్రియను డి పి ఆర్ సి కోఆర్డినేటర్ షణ్ముగం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నీరు కలుషితం ద్వారా ఎటువంటి వ్యాధులు వ్యాప్తి చెందిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు జిల్లా కలెక్టర్.. ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మించిన పశువుల నీటి తొట్టెను పరిశీలించిన కలెక్టర్ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.33వేలతో నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెను కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో పశువులకు దాహార్తి తీర్చేలా నూతనంగా నిర్మించిన నీటి తోటల్లో నీరు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు..

ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రం ను పరిశీలించిన కలెక్టర్

బంగారు పాలెం మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మండల పరిధి లో ఈ-వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఇండ్లు,హాస్పిటల్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల నుండి ఉత్పన్నమయ్యే కంప్యూటర్లు, టీవీలు, రేడియోలు, మొబైల్ ఫోన్ లు వాషింగ్ మిషన్లు, మైక్రో ఓవెన్లు,సిడి ప్లేయర్లు, ఫ్యాన్లు మొదలగు వస్తువులను పర్యావరణ హితంగా నిర్వహించడం ద్వారా రీసైక్లింగ్ చేసేందుకు ఏర్పాటుచేసిన కలెక్షన్స్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు..ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రం ఈ నెల 19 వ తేదీ నుండి మే మూడో శనివారం వరకు ఉ.10 గంటల నుంచి సా. 5 గంటల వరకు సిబ్బంది సేకరణ కేంద్రం నందు విధులు నిర్వర్తించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి కలెక్టర్ కి వివరించారు.ముత్యాలమ్మ ఆలయం వద్ద చలివేంద్రము ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బంగారుపాళ్యం మండల కేంద్రంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బంగారు పాల్యం మండల కేంద్రంలో బజారు వీధిలో ముత్యాలమ్మ ఆలయంను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించారు.బంగారుపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్లు,సిబ్బంది సమయపాలన పాటించాలి:జిల్లా కలెక్టర్ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బంగారు పాళ్యం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించారు..అనంతరం జిల్లా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో సమావేశమై మాట్లాడుతూ...ఆరోగ్య సేవల నిమిత్తం సామాజిక ఆరోగ్య కేంద్రం నకు వచ్చే పేషెంట్లకు సకాలంలో వైద్య సేవలు అందించాలని,విధుల పట్ల బాధ్యతగా ఉండాలని,డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని,పేషెంట్లకు డాక్టర్స్ అందుబాటులో ఉండాలని తెలిపారు. పేషెంట్లకు అవసరమైన అత్యవసర మందులను కొనుగోలు చేయాలని ఆదేశించారు.ప్రతిరోజు సామాజిక ఆరోగ్య కేంద్రం నకు 250 నుండి 300 దాకా ఓపి కేసులు రావడం జరుగుతాయని డయాలసిస్ కేంద్రం నకు కూడా చుట్టు పక్కల ప్రాంతాల డయాలసిస్ పేషెంట్లు రావడం జరుగు తుందని హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శిరీష కలెక్టర్ కి వివరించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దారు రాజేంద్రప్రసాద్, ఇన్చార్జ్ ఎంపీడీఓ శ్రీధర్, మాజీ జెడ్పీ చైర్మన్ ఎంబీ.కుమార రాజా, సర్పంచ్ఎంబీ. పద్మావతి కృష్ణమూర్తి.. వైఎస్. సర్పంచి. కామరాజు. పలువురు సంబంధిత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు..

## జంగంపల్లి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్.



పీలేరు ఏప్రిల్ 19 మనం న్యూస్: పీలేరు మండలం వేపులు బైలు గ్రామపంచాయతీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలజంగంపల్లిలో శనివారం ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామ సచివాలసిబ్బందితో కలిసి ప్రధానోపాధ్యాయులు గంగాధరం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా తాటిపర్తి గంగాధర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొనాలని గ్రామంలో పాఠశాల, ప్రతి ఇంటిలో పరిశుభ్రత పచ్చదనం పాటించాలని ప్లాస్టిక్ వ్యర్థ వినియోగాలపై అవగాహన కల్పించి వీలైనంతవరకు ప్లాస్టిక్ వినియోగాలని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనిఅన్నారు. ఈకార్యక్రమంలోసచివాలయ కార్యదర్శి అయ్యప్ప జంగంపల్లి పీహెచ్ఎంఓ నందిని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని మొక్కల పెంపకం చేపట్టాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.వీఆర్వో రమణ స్వచ్ఛ ఆంధ్ర పై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఈకార్యక్రమంలోసచివాలయం సిబ్బంది, పీహెచ్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు షరీఫ్, బి.వి రమణ, రామమూర్తి,రమణయ్య, ఆనందరాజు, అశోక్ కుమార్,ఎస్ మహమ్మద్ ఫరూక్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంచాయతీ పరిధిలో సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు.



బంగారు పాల్యం. ఏప్రిల్ 19 మనం న్యూస్ : చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం కాటప్ప గారి పల్లి పంచాయతీ పరిధిలోని ఎగువ ఎద్దుల వారి పల్లి గ్రామంలో స్థానిక సర్పంచి పాల్యం అనసూయమ్మ, యువ నాయకులు పాలెం కరుణాకర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో దిగువ ఎద్దుల వారి పల్లి కాటప్ప గారి పల్లి గ్రామంలో కూడా చెత్తాచెదారం లేకుండా మురికినీటి కాలువలు వాటిపై దృష్టి పెట్టినట్లు.... పంచాయతీలోని గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టినట్లు సర్పంచ్ అనసూయమ్మ తెలిపారు. ఇలా వృధాగా ఉన్న చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించి ఒక కిలోమీటర్ దూరంలో బయటి ప్రాంతానికి చేరవేసినట్లు ఆమె తెలిపారు


## సర్దార్ గౌతమ్ లచ్చన్న 119. వర్ధింతి

**స్వాతంత్ర్య సమర యోధుడు, బలహీన బడుగు వర్గాల ఆశాజ్యోతి , ఉద్యమాల అగ్ని కణిక, కీ"శే"డా" సర్దార్ గౌతు లచ్చన్న గారి 119వ వర్ధంతి**



బంగారు పాళ్యం ఏప్రిల్ 19 మనం న్యూస్.ఈడిగ గౌడ్ సంఘం కార్యాలయంలో శనివారం చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్ ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.సర్దార్ గౌతు లచ్చన్న గారు పారిశ్రామిక కల్లు గీత సహకార సంఘాలను ఏర్పాటు చేసి వారి జీవనాభివృద్ధికి దోహదం చేసి గీత కార్మికుల ఆరాధ్యదైవం అయ్యారని,జి.ఓ.16ద్వారా గీత కులాల ఐక్యతకు పాటు బడిన మహోన్నత వ్యక్తి.గౌతులచ్చన్నగారి స్పూర్తి ఆశయం సిద్ధాంతాలమేరకు మన కూటమి ప్రభుత్వం రధసారధి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కల్లు గీత కులాల కు మద్యం షాపులు 10శాతం రిజర్వేషన్ కల్పించి గీత కులాల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని వక్తలు తెలిపారు .ఈకార్యక్రమంలో ఎ.పి.గీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు మహేంద్ర గౌడ్, నీరజాక్షులుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుసా జనార్ధన్ గౌడ్, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళిగౌడ్, గౌడ్ సంఘం నాయకులు కె.బాలాజీగౌడ్,బి.గోపిగౌడ్,బి.నాగయ్య గౌడ్,ఎ.హరిగౌడ్,వి.లోకనాదంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్ రాష్ట్ర డైరెక్టర్ ను కలిసిన అంజుమాన్ కమిటీ



పుంగనూరు ఏప్రిల్ 19 మనంన్యూస్: పుంగనూరు పట్టణంలోని అంజుమాన్ కమిటీ సభ్యులు శనివారం అన్నమయ్య జిల్లా మదనపల్లి కు విచ్చేసిన. రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పటాన్ ఖాదర్ ను అంజుమాన్ కమిటీ సెక్రటరీ ఇబ్రహీం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి వ్యాక్సిన్ వేసేందుకు పుంగనూరులోని ప్రత్యేక శిబిరం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆయనను అంజుమన్ కమిటీ సభ్యులు కోరగా వారు తప్పకుండా వ్యాక్సిన్ వేసేందుకు త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో అంజుమాన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు


## ఏసీబీ దాడులలో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విఆర్ఓ తాసిల్దార్



మనం న్యూస్ సదుం ఏప్రిల్ 19: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం అమ్మగారిపల్లి పంచాయతీ పరిధిలో భూములు రీ సర్వేలో తప్పుగా పడిన భూమికి నెంబర్లు సరిదిద్దమని అడిగితే లంచం డిమాండ్ చేసిన వీఆర్వోను తాసిల్దార్ను ఏసీబీ అధికారులు శనివారం మధ్యాహ్నం దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పట్టుకున్నారు.ఏసీబీ ఏ ఎస్ పి జెస్సీ ప్రశాంతి డిఎస్పి విమల కుమారి ల వివరాల మేరకు సదుం మండలం అమ్మగారి పల్లె పంచాయతీకి చెందిన షఫీ ఉల్లాకు సంబంధించి 2023లో జరిగిన రీ సర్వేలో ఐదు ఎకరాల 60 సెంట్లు పొలం ఐదు ఎకరాల 83 సెంట్లుగా నమోదయినట్లు దానిని సరి చేయమని పలుమార్లు విఆర్ఓ చుట్టూ తిరిగినట్లు చెప్పారు. దాంతోపాటు ఆ భూమి సెటిల్మెంట్ అయితే అసైన్మెంట్ భూమిగా నమోదయింది దీనిని మార్చాలని పలుమార్లు రైతు విజ్ఞప్తి చేసినారు.అయితే తనకు ఒకటిన్నర లక్ష డబ్బు ఇస్తే చేసి పెడతానని వీఆర్వో మహబూబ్ బాషా ,ఇన్చార్జి తాసిల్దార్ మార హుస్సేన్ లు డిమాండ్ చేసినట్లు దానితో రైతు విసిగిపోయి ఏసీబీ ని ఆశ్రయించారు .ఈ మేరకు శనివారం తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతు షఫీ ఉల్లా డబ్బులు అందజేస్తుండగా ఏసీబీ వాళ్ళు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఇరువురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర స్వచ్ఛ రాజంపేట ఆరోగ్యాంధ్ర లక్ష్యం.

**రాజంపేట లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీలో పాల్గొన్న చమర్తి జగన్మోహన్ రాజు,**



రాజంపేట, ఏప్రిల్ 19,మనం న్యూస్.: స్వచ్ఛ్ ఆంధ్ర పాటిస్తే ఆరోగ్యాంధ్ర సాధ్యమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్ఎస్ రోడ్డు మీదుగా స్వచ్ఛ్ ఆంధ్ర ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచంద్రా చేపడితే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతి శనివారం స్వచంద్రా స్వర్ణాంధ్ర ఆరోగ్యాంధ్ర ప్రత్యేక కార్యక్రమం చేపడుతుందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని అనుసరించి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు.౦

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం



రాయచోటి ఏప్రిల్ 19 మనం న్యూస్

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంకల్ప హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. అనంతనాగ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫస్ట్ ఎయిడ్ అనేది గాయపడిన లేదా అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన వ్యక్తికి పూర్తి వైద్యసాయం అందే వరకు ప్రాథమికంగా ఇచ్చే చికిత్స ఇది బాధితుని ప్రాణాలను రక్షించడానికి స్థితిని నిలుపుకోవడానికి మరింత ప్రమాదం నుంచి నివారించడానికి ఉపయోగపడుతుంది అని వివరించారు డాక్టర్ అనంతనాగ్ సిపిఆర్ ( కార్డియోపల్మనరీ రిసస్సిటేషన్) యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ గుండెపోటు ఊపిరితిత్తుల సమస్యలు మూర్ఛ రక్తస్రావం పాము లేదా పురుగు కాటులు వంటి అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించడం ఎంత అవసరమో వివరించారు సిపిఆర్ చేయడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది అని తెలియజేశారు కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండటం అత్యవసరం ఇది తమ కుటుంబ సభ్యులతో పాటు సమాజానికి కూడా ఉపయోగపడుతుంది అని చెప్పారు.అలాగే ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్స ద్వారా బాధితులను కాపాడే ప్రయత్నం చేయాలని సూచించారు విద్యార్థులకు సిపిఆర్ ప్రాక్టికల్ పద్ధతులు చూపించడమేకాకుండా వారిచే చేయించి అవగాహన కల్పించారు. డాక్టర్ కె. అనంతనాగ్ను కళాశాల తరపున ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ ఇంతియాజ్ ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ శ్రీ కె. రెడ్డయ్య విభాగ సభ్యులు గణేష్, హరినాధ పావని పాల్గొన్నారు.

## వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



తిరుమల,ఏప్రిల్19,మనం న్యూస్:శ్రీవారి దర్శనార్థం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు శనివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.భక్తుల రద్దీ పెరగడంతో నారాయణగిరి షెడ్లు, క్యూలైన్లు, కంపార్ట్ మెంట్లలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అక్షయ కిచెన్ ను తనిఖీ చేసి భక్తుల కోసం తయారు చేస్తున్న అన్న ప్రసాదాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి జాప్యం లేకుండా భక్తులకు ఎప్పటికప్పుడు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు నిరంతరాయంగా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడుతూ అధిక రద్దీ కారణంగా దర్శనం కోసం వేచి ఉండే సమయం పెరుగుతుండటంతో ఎలాంటి ఆందోళన చెందకుండా టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనంతో శ్రీవారిని దర్శించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్ కుమార్, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, ఏఈవో శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందిస్తాం

# రైతుల పక్షాన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

**మండుటెండలో దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించిన చమర్తి**





రాజంపేట, ఏప్రిల్ 19, మనం న్యూస్: అకాల గాలి వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం అందించి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడుతుందనీ రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు శనివారం కొల్లావారిపల్లె మిట్టమీద పల్లి శవనవారి పల్లెలో దెబ్బతిన్న పంట పొలాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదని రైతులకు అందించే నష్టపరిహారం ప్రభుత్వాదేశాల ప్రకారం అందుతుందని అలాగే ఇన్సూరెన్స్ కూడా త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని కూటమి ప్రభుత్వంలో ప్రతి రైతు తల ఎత్తుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు చేతికొచ్చిన బిడ్డను కోల్పోతే తల్లిదండ్రులకు ఎంత బాధ కలుగుతుందో చేతికి వచ్చిన పంట నేలపాలైతే రైతుకు అంతే బాధ కలుగుతుందని అటువంటి రైతు బాధ తెలిసిన ప్రభుత్వం రాష్ట్రంలో ఉమ్మడి ఎన్ డి ఏ ప్రభుత్వం ఉందని కావున నష్టపోయిన ప్రతి రైతు వెంటనే కోలుకునేలా ప్రభుత్వం నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట తాహసిల్దార్ పీర్ మున్ని అగ్రికల్చర్ అధికారి హెచ్ ఓ గ్రామ సచివాలయ అధికారులు ముఖ్యంగా రైతులు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు ఆయన వెంట పాల్గొన్నారు.

## రూ. లక్ష ఇస్తే అక్రమం సక్రమం అనే శీర్షిక పూర్తిగా అవాస్తవం

చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 19 మనం న్యూస్బీ లక్ష రూపాయలు ఇస్తే అక్రమం సక్రమం అనే శీర్షిక ఒక దినపత్రికలో ప్రచురితం కావడం అవాస్తమని పట్టాదారుడు కే చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో కే చంద్రశేఖర్ మాట్లాడుతూ 329 వ సర్వే నెంబర్లు అనుసంధానం గా ఉన్న 62వ ఫ్లాట్ లో నీటి ఎద్దడి కారణంగా బోరు వేశామన్నారు. ఎవరో తమపై కక్ష కట్టి అవాస్తవాలను తెలియజేయడంతోపాటు రెవెన్యూ సిబ్బందికి లక్ష రూపాయలు ఇచ్చామని తప్పుడు కథనాలు రాయడం సమంజసం కాదన్నారు. రెవెన్యూ సిబ్బందికి లక్ష రూపాయలు ఇచ్చామన్నది నిరూపించగలరా అని ఎదురు ప్రశ్నలు వేశారు. దీనిపై దళిత నాయకులు స్పందిస్తూ ఈ దిన పత్రికలలో ప్రచురితమయ్యే కథనాలు ప్రజలు ఉపయోగకరంగా ఉండాలి గాని, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరి కాదన్నారు. ఇలాంటి కథనాలు మరలా పునరావృతం అయితే చట్టపరమైన చర్యలకు సిద్ధపడాల్సి వస్తుందని హెచ్చరించారు.

## చెట్టును ఢీకొన్న ఓమిని : ఐదుగురికి గాయాలు : ఒకరు మృతి



మదనపల్లి, ఏప్రిల్ 19,మనం న్యూస్మారుతి వ్యాను రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొని ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లె మండలంలో శనివారం జరిగిన ఘటనపై పోలీసుల కథనం. సిటిఎం ఆంజనేయుని గుడి సమీపంలో అన్నమయ్య జిల్లా, రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం నుంచి మదనపల్లికి వస్తున్న మారుతి వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితులను108లో మదనపల్లి కు తరలించారు. బాదితుల వివరాలు తెలియాల్సి ఉంది. కాగా మల్లూరు వాళ్ల పల్లెకు చెందిన ఆరిఫ్ చనిపోగా ముజాహుద్దీన్ తీవ్రంగా గాయపడ్డారు.

## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్




కలికిరి ఏప్రిల్ 19 మనం న్యూస్ :కలికిరి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ను ఎంపీడీవో భానుమూర్తి రావు, టీడీపీ యువనేత రెడ్డి వారి యోగేష్ రెడ్డి, పంచాయతీ ఈవో జీ. అశోక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యల్లయ్య, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, విద్యాధికారి నాగార్జున రెడ్డి, మండల స్వచ్ఛ భారత్ మిషన్ రీసోర్స్ కో ఆర్డినేటర్ శంకర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ అరుంధతి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## లాంగ్ వీకెండ్ కావడంతో
# తిరుమలకు పోటెత్తిన భక్తులు..
### స్వామివారి దర్శనానికి 24 గంటలు సమయం



తిరుమల,ఏప్రిల్19,మనం న్యూస్: కలియుగ వైకుంఠం తిరుమల భక్తజన సంద్రంగా మారింది.. పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు పోటెత్తడంతో సప్తగిరులు గోవిందనామ స్మరణతో మార్మోగుతున్నాయి. శుక్రవారం గుడ్ ఫ్రైడే కావడంతో లాంగ్ వీకెండ్ కలిసొచ్చింది భక్తులకు..శనివారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది. ఈ క్రమంలో సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతున్నట్లు సమాచారం. ఉచిత సర్వదర్శనానికి అన్ని కంపార్ట్ మెంట్లు నిండి బయట %ఏదీజ% వరకు క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు.ఇక టైమ్ స్లాట్ ( %ూాణ%) దర్శనానికి 6 గంటలు, రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతోందని టీటీడీ సమాచారం ఇచ్చింది. ఇదిలా ఉండగా.. శుక్రవారం తిరుమల శ్రీవారిని 58,519 మంది భక్తులు దర్శించుకోగా.. 30,360 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నట్లు తెలిపారు టీటీడీ అధికారులు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.27 కోట్ల వచ్చినట్లు తెలిపారు అధికారులు. భక్తుల రద్దీకి తగ్గట్టు ఏర్పాట్లు చేపట్టామని.. రద్దీ ప్రాంతాలలో శ్రీవారి సేవకుల ద్వారా పాలు, నీళ్ళు, అన్న ప్రసాదాలు పంపిణి చేస్తున్నామని తెలిపారు టీటీడీ అధికారులు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



తిరుమల,ఏప్రిల్19,మనం న్యూస్:బెంగుళూరుకు చెందిన బీఎంకే నగేష్ అనే భక్తుడు టీటీడీ సర్వ శ్రేయాస్ ట్రస్టుకు శనివారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి దాత తరఫున విరాళం డీడీని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అందజేశారు.


## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర






కానిపాకం ఏప్రిల్ 19 మనం న్యూస్ శ్రీ స్వామివారి దేవస్థానం నందు ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనల మేరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మొదటిగా సిబ్బందితో స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది, ఆ తరువాత ర్యాలీగా దేవస్థానం అతిథి గృహం నుండి బస్టాండు అన్నదానం తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈవో ఆఫీస్, మాడా వీధులు ప్రాంతాల్లో పరిశుభ్రత నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఈఓ లు ధనంజయ, ఎస్వి కృష్ణారెడ్డి, సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, దేవస్థానం సిబ్బంది తదితర్లులు పాల్గొన్నారు.

## ఎస్ వి వైద్య కళాశాలలో ఇ - వ్యర్థాలపై అవగాహన కార్యక్రమం



తిరుపతి,ఏప్రిల్19,మనం న్యూస్: ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో ప్రతినెల మూడవ శనివారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ఇ-వ్యర్థాలు, లేదా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, విస్మరించబడిన విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలను సూచిస్తాయి, అవి ఇకపై పనిచేయవు లేదా కావాల్సినవి కావువాడేసిన కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్‌లు, ఆస్పత్రి ఎమర్జెన్సీ వార్డులో, వైద్య కళాశాల క్లాస్ రూముల్లో వాడుతున్న ఎలక్ట్రానిక్ పరికరాలు, టెలివిజన్లు మరియు ఉపకరణాలు వంటి ఈ పరికరాలు విలువైన మరియు ప్రమాదకరమైన పదార్థాలను కలిగి ఉంటాయి, అవి సరిగ్గా పారవేయకపోతే పర్యావరణానికి హానికరం. ఉత్పత్తి జీవితకాలాన్ని పరిశోధించి, ఎక్కువ కాలం ఉండేలా రూపొందించబడిన పరికరాలను ఎంచుకోండి. ఈ వ్యూహాలను అవలంబించడం ద్వారా, వ్యక్తులు మరియు వ్యాపారాలు పెరుగుతున్న ఇ-వ్యర్థాల సంక్షోభాన్ని తగ్గించడంలో మరియు మరింత స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంలో గణనీయంగా దోహదపడతాయి. ఈ సందర్భంగా ఆయన వైద్య అధ్యాపకులకు, విద్య విద్యార్థులకు, వైద్య సిబ్బందికి, నాలుగో తరగతి సిబ్బందికి, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ డి.ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మాధవి లత, వివిధ విభాగాల అధిపతులు, యు జి, పి జి వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఆలయ కుంభాభిషేక వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల.



శ్రీకాళహస్తిరూరల్, ఏప్రిల్ 19,మనం న్యూస్. మండలంలోని వెంకటాపురం గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ వినాయక స్వామి వారి గుడి మహా కుంభాభిషేక కార్యక్రమ%శీ% శనివారం వేడుకగా నిర్వహించారు. గ్రామస్థుల ఆహ్వానం తో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పూజాకార్యక్రమం లో పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరుకున్నారు.గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఆర్ఓ ప్లాంట్ ను వారం రోజులలో ఏర్పాటు చేయనున్నట్టు ఎమ్మెల్యే బొజ్జల గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

# భక్తులు వాహనాల నుండి బయటకు చెత్తను విసరడం మానుకోవాలి

### స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో టీటీడీ అదనపు సి.హెచ్.వెంకయ్య చౌదరి






తిరుమల,ఏప్రిల్19,మనం న్యూస్:పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ (ఆఖరి మెట్టు) వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు.తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు.అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, శ్రీమతి సదాలక్ష్మీ, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# కేంద్రీయ విచారణ కార్యాలయం పునర్వ్యవస్థీకరణపై టీటీడీ ఈవో సమీక్ష






తిరుమల,ఏప్రిల్19,మనం న్యూస్:తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా కేంద్రీయ విచారణ కార్యాలయంలో మెరుగైన వసతులు కల్పించేందుకు టీటీడీ ఈవో జె.శ్యామల రావు అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శనివారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో కేంద్రీయ విచారణ కార్యాలయం పునర్వ్యవస్థీకరణపై సమీక్ష నిర్వహించారు. తిరుమలలోని కేంద్రీయ విచారణ కార్యాలయం భక్తులకు వసతి, దర్శన టికెట్లు, ఇతర అవసరమైన సేవలను అందించే ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది. అయితే గత కొంత కాలంగా, ముఖ్యంగా రద్దీ సమయంలో సీఆర్వోకు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు.ఈ భవనాన్ని చాలా దశాబ్దాల క్రితం నిర్మించడంతో రోజురోజుకీ పెరిగిపోతున్న భక్తుల సంఖ్యత తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు.ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌కు చెందిన ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్ డాక్టర్ జి.కార్తీక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపొందించి సమగ్ర పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను టీటీడీ అధికారులకు వివరించారు.ఈ ప్రజెంటేషన్‌లో భక్తుల రాకపోకలను సులభతరం చేయడం, స్థల వినియోగాన్ని సమర్ధవంతంగా చేసుకోవడం, సిఆర్వో, పీఏసీ-1 ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై లోతైన అధ్యయనం చేసి పలు ప్రతిపాదనలను వెల్లడించారు.ఈ పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక తిరుమల ఏడుకొండల ఆధ్యాత్మిక మహాత్యాన్ని, పర్యావరణానికి అనుగుణమైన నగర ప్రణాళికా సూత్రాలను సమన్వయం చేస్తూ రూపొందించబడింది.ఈ సందర్భంగా ఈఓ శ్యామలరావు మాట్లాడుతూ ప్రత్యేక క్యూ లైన్లు, భక్తులు వేచి ఉండే ప్రాంతాలు, ప్రస్తుత భవనాల పునరుద్ధరణ వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ ప్రణాళిక టీటీడీ దీర్ఘకాలిక మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా కూడా ఉండాలని సూచించారు.ప్రస్తుత రద్దీ పరిస్థితులను చక్కదిద్దడం , కొన్ని దశాబ్దాలుగా ఉన్న భవనాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, అలాగే వచ్చే కొన్ని దశాబ్దాల అవసరాలను దృష్టిలో ఉంచుకోవడం ఈ ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశమని ఈఓ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, టీటీడీ పట్టణ ప్రణాళిక- డిజైన్ నిపుణులు రాముడు, తిరుమల ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, వీ జీవోలు రాంకుమార్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి గోశాలలో గోవుల గడ్డిని గత పాలకులు వదలలేదు

### టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు





తిరుపతి(టీటీడి),ఏప్రిల్19,మనం న్యూస్:టిటిడి గోశాలలో గోవులకు పెట్టే గడ్డిని కూడా గత పాలకులు వదలలేదని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడారు. టిటిడి గోశాలలో ఆల్ ఇండియా గోసంరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి, టిటిడి గోసంరక్షణ పూర్వ సభ్యులు శ్రీ కోటి శ్రీధర్ , టిటిడి బోర్డు సభ్యులు, మీడియాతో కలిసి ఛైర్మన్ శనివారం పరిశీలించారు. ప్రస్తుతం గోవులకు అందుతున్న దాణా, త్రాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యం జరుగుతుందా తదితర అంశాలను గోశాల ఇంఛార్జి డైరెక్టర్ శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. గోశాలలో గోవులు, పేయ దూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టిటిడి గోశాలపై కోర్టుల్లో పిల్స్ దాఖలు చేస్తామని కొంత మంది ఫోన్ లు చేస్తున్నారని, వారిని ఒకటే కోరుతున్నా, గత ఐదేళ్ల పాలనలో టిటిడిలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ చెప్పారు . గతంలో పింక్ డైమండ్ మీద కోర్టులో కేసు వేశారని, ఆ కేసు ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక టిటిడిలో ఎలాంటి అవినీతి జరుగలేదని తాను హామీ ఇస్తున్నానని చెప్పారు. టిటిడిలో గత 10 నెలల్లో ఏమి జరుగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్న గ్లోబల్ ప్రచారం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదని సూచించారు. 2023-24 ఏడాదిలో అప్పట్లో టిటిడి గోసంరక్షణ సలహాదారు శ్రీ కోటి శ్రీధర్ చెప్పిన మాటలను చూస్తుంటే , టిటిడి గోశాలలో జరిగిన అవకతవకలపై మాకు తెలిసింది కొంతే, ఇంకా చాలా ఉందని చెప్పారు. టిటిడి గోశాల గోవులను కూడా ఒంగోలులో అమ్ముకున్నట్లు తెలుస్తోందన్నారు.

గతంలో టిటిడి గోశాల సంచాలకులుగా పనిచేసిన డా. హరినాథ్ రెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్ లాగా భావించి భారీ అవకతవకలకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. ఎవరిని గోశాలలోకి రానివ్వకుండా హరినాథ్ రెడ్డి నియంతృత్వంగా వ్యవహరించారన్నారు. వైద్యులను, ఇతరులను గోశాలకు రానివ్వకుండా వేధించారణే ఆరోపణలు ఉన్నాయన్నారు.

టిటిడిలో జరిగిన పలు అవకతవకలపై అవసరమైతే ఏసీబీ విచారణ కోరుతామని ఛైర్మన్ మాట్లాడారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు సభ్యులు జి.భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ,టిటిడి గోశాలలో గోవుల సహజ మరణాలపై అసత్య ప్రచారం చేసి, టిటిడి ప్రతిష్టతను పలుచన చేస్తున్న టిటిడి పూర్వ ఛైర్మన్ శ్రీ బి కరుణాకర్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టామని, వాటికి సంబంధించిన పూర్తి వివరాలు తమ దగ్గర ఉన్నాయన్నారు. చట్టాలనుండి తప్పించుకోలేరని మాట్లాడారు.

టిటిడి గోశాలలో గత పాలకుల పాలనలో ఉన్న పూర్వ సంచాలకులు డాక్టర్ హరినాథ్ రెడ్డి పలు అక్రమాలకు పాల్పడ్డారని గతంలో గోశాల సంరక్షణ సభ్యులుగా పనిచేసిన కోటి శ్రీధర్ ఆరోపించారు. మందులు, గడ్డి, ఇతర రాష్ట్రాల నుండి గోవుల కొనుగోలులో భారీగా అవకతవకలు, గోవులు ప్రసవం అయ్యాక గోవులు ఏమయ్యాయో పూర్తి స్థాయిలో లెక్కలు లేవని ఆయన ఆరోపించారు. టిటిడి గోశాలను వివాదం చేయవద్దని ఆయన కోరారు.

ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి,శాంతా రామ్,నరేష్ కుమార్, ఆల్ ఇండియా గోసంరక్షణ జనరల్ సెక్రటరీ కోటి శ్రీధర్ పాల్గొన్నారు.

## శ్రీవారి మొదటి దర్శనం భాగ్యం కల్పించిన
# శరభయ్య యాదవ్ విగ్రహాన్ని, పీఠంని తిరుమలలో ఏర్పాటు చేయాలి

### వాసుదేవా యాదవ్ సేవా సంఘం




తిరుపతి : శ్రీ వెంకటేశ్వర స్వామి మొదటి దర్శన భాగ్యం కలిగిన సన్నిధి గొల్ల శరభయ్యా యాదవ్ విగ్రహాన్ని మరియు శరభయ్యా యాదవ్ పీఠం తిరుమలలో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన మొదటి బోర్డు సమావేశం తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపినందుకు మొదటగా వాసుదేవా యాదవ్ సేవా సంఘం నరసింహ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వాసుదేవ యాదవ్ సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే విగ్రహ ప్రతిష్ట పీఠాన్ని ఏర్పాట్లకు చర్య తీసుకోగలరని రాష్ట్ర ప్రభుత్వానికి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. అలాగే నేడు తిరుమలలో అన్నమయ్య వర్ధంతి, జయంతులు ,తరిగొండ వెంగమాంబ కు స్థలం ప్రత్యేక పూజా కార్యక్రమాలు

అనంత ఆల్వారు గారికి ఆలయము మరియు మఠం

అలాగే తిరుమల నంబి గారికి ఆలయము మఠము

అలాగే శ్రీవారితో పాచికలాడిన మహంతువారికి మఠము పూజా కార్యక్రమాలు ఆనవాయితీగా జరుగుతున్నాయి .కానీ ఈ ప్రపంచానికి మొట్టమొదట వెంకటేశ్వర స్వామిని పుట్ట నుండి దేదీప్యమానంగా వెలిగే విధంగా చోళ రాజు వద్ద పశువుల కాపరిగా ఉంటూ శ్రీవారిని మొట్టమొదట బయటికి తీసుకు వచ్చినది శరభయ్య యాదవ్ చరిత్ర ఆధారం కలిగిన మొదటి భక్తుడు శరభయ్య గారు వారి తర్వాతే శ్రీవారిని కొలిచిన వారే పైన ఉదహరించిన వారు కావున నిజమైన భక్తుడైన శరభయ్యా యాదవ్ కి విగ్రహాన్ని ఆవిష్కరించి పీఠం ఏర్పాటు చేసి భారత దేశంలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి న్యాయం చెయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుకి అలాగే రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కి ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వాసుదేవా యాదవ్ సేవా సంఘం తరపున కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సన్నిధి కిషోర్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, కోశాధికారి వెంకట రామచంద్ర యాదవ్ ,ఉపాధ్యక్షులు కట్టా జయరామ్ యాదవ్,, ఉల్లిపాయల ముని మేఘనాధం యాదవ్ , కార్యదర్శులు కుడితి సుబ్రహ్మణ్యం యాదవ్, చింతా రమేష్ యాదవ్ ,కార్యనిర్వహార కార్యదర్శి జల్లి తులసి యాదవ్ ,సంయుక్త కార్యదర్శి చింతాబరణి యాదవ్ , సాంకేతిక సలహా గారు బి లక్ష్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19,మనం న్యూస్. పట్టణం లోని ఎన్టీఆర్ పార్కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా పార్కు పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థములు, చెత్తను ఊడ్చి శుభ్రపరచారు. కార్యక్రమ%శీ% లో శ్రీకాళహస్తిడి ఎస్పీ నరసింహ మూర్తి, సీఐ గోపి, సబ్ డివిజన్ పోలీసు అధికారులు, మునిసిపాలిటీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# మదనపల్లిలో హ్యాపీ కన్సల్టెన్సీ ప్రారంభం

**సామాన్య ప్రజలకు అందుబాటులో భవన నిర్మాణ సామగ్రి**
**హ్యాపీ కన్సల్టెన్సీ యజమాని నరసయ్య**



మదనపల్లి, ఏప్రిల్ 19,మనం న్యూస్: మదనపల్లెలో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ సెలక్షన్స్ కు హ్యాపీ కన్సల్టెన్సీ హబ్ అందుబాటులోకి వచ్చిందని నిర్వాహకులు నరసయ్య వెల్లడించారు. శనివారం మదనపల్లె టౌన్ రామరావు కాలనీలో హ్యాపీ కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ కన్సల్టెన్సీ నరసయ్య చేతులమీదుగా కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ తేజ్ మాట్లాడుతూ అన్ని రకాల సైజుల మట్టి ఇటుకలు-లిఫ్ట్ ఇటుకలు, జిప్స్ సిమెంట్, ఇటుకలు, వెయిట్లెస్ ఇటుకలు, రాతి ఇటుక దిమ్మెలు గునాది రాయి, బాంగ్రా రాయి, పిచ్చిరాయి, బెంజి రాయి, కాపాందు వాలు సైజురాయి, కాంపౌండు వాలుకు నేచరల్ రాతి ప్లేట్లు, కాంపౌండు వాలుకు ఇసుక, గమ్ము, సిమెంట్‌తో తయారైన ఇటుక దిమ్మెలు, పార్కింగ్కు మందమైన సిమెంట్, రాతి ఇటుకలు ఇసుక, కంకర, సిమెంట్, కంకర పొడి, మిక్సింగ్ డస్ట్ కంకర, మొరుము మట్టి, ఎర్రమట్టి, వెంచర్ల మెటీరియల్స్ ను బిల్డింగ్స్, అపార్ట్మెంట్లు నిర్మాణాలకు సప్లయ్ చేయబడునని హ్యాపి కన్సల్టెన్సీ నిర్వాహకులు నరసయ్య తెలిపారు. ప్రైవేటు వారికి, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు, మెటీరియల్స్ ట్రాక్టర్లతో, టిప్పర్లతో సకాలములో సప్లయ్ చేయబడునన్నారు. ఇంటి పైకప్పు డిజైన్ పెంకులు, టేకు, ప్లాస్టిక్, వేప దాలబందరాలు, కిటికీలు, కంప్యూటర్ డిజైన్లతో సప్లయ్ చేయబడును. అదే విధంగా కన్‌స్ట్రక్షన్ బిల్డింగ్లకు, అపార్ట్మెంట్లకు, చిన్న, చిన్న పనులకు ఇసుక, ఇటుక, కంకర, సిమెంటు, లూజుగాను సప్లయ్ చేయబడును అని తెలిపారు.

బిల్డింగ్ నిర్మాణం చేసే సమయంలో వినియోగించే మెటీరియల్స్ ఇసుక జల్లెల్లు, నీటి డ్రమ్ములు నీటి ట్యాంకులు నిచ్చెనలు స్టూళ్లు గునాదిలో రాయి తీసే కటింగ్ మిషన్లు, చెట్ల కొమ్మల కటింగ్ మిషన్లు, గార్డెన్ క్లీనింగ్ లకు, బేల్దార్లకు పనిముట్లు, జె.సి.బిలు బాడుగకు ఇవ్వబడునని తెలిపారు. మీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్కు ఫైనాన్స్ వారిని, వాస్తు వారిని, ప్లానింగ్ ఇంజనీర్లను కాంట్రాక్టర్లను, నీటి బోరు వేసే వారిని, మోల్డింగ్ లీకేజి వారిని సమకూర్చబడును. తమ ఆఫీసు అడ్రస్సు రామారావు కాలనీ, మెయిన్ రోడ్, పోస్టాఫీసు ప్రక్కన డోర్ నెం. 3-169-3ఎ.లో సంప్రదించాలని లేదా సెల్ ఫోన్ నంబర్ 7382180403 కు ఫోన్ చేయాలని కోరారు.

# మదనపల్లె వైసీపీ జెండా ఎగుర వేస్తాం

**నిస్సార్ అహమ్మద్ గెలుపు కోసం పని చేస్తాం**

**నిస్సార్ అహమ్మద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నిమ్మనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



మదనపల్లి, ఏప్రిల్ 19, మనం న్యూస్: నిమ్మనపల్లె మండలంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రాబోయే ఎన్నికలలో మదనపల్లెలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని నిమ్మనపల్లె మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యులు ప్రకటించారు. శనివారం మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నాయకులు సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ కు పూలమాలలు వేసి, పూల బోకేలు అందించి దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడే నిమ్మనపల్లె మండల నాయకులు కష్ట సమయంలో పార్టీని అంటిపెట్టుకుని వున్నారని వారికి ఏ ఇబ్బంది వచ్చినా వెంటానే స్పందించి అండగా వుంటానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా నిమ్మనపల్లె మండల నాయకులు మాట్లాడుతూ కమిటీలలో స్థానం కల్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి. మిథున్ రెడ్డి, మదనపల్లె నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, పార్టీ పెద్దలకు తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన పదవులకు న్యాయం చేస్తామని ప్రకటించారు. మదనపల్లె నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని, నిస్సార్ అహమ్మద్ ను ఎమ్మెల్యే చేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజ, యూత్ ప్రెసిడెంట్ యోగానంద రెడ్డి, కార్యదర్శి ఖాదర్ భాష, బూత్ కమిటీ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజగోపాల్, రైతు విభాగ అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి (బాబు), విద్యార్థి విభాగం ప్రశాంత్, కో ఆప్షన్స్ సభ్యులు శారద రెడ్డి, నాగమణి, బిసి సెల్ రమేష్ బాబు, రామయ్య, చేనేత విభాగం రెడ్డి ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**

# ఘనంగా వీడ్కోలు మరియు కళాశాల వార్షికోత్సవ వేడుకలు




వెదురు కుప్పం మనం న్యూస్ ఏప్రిల్ 19 : వెదురు కుప్పం మండలం కేంద్రంలో డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు మరియు కళాశాల వార్షికోత్సవ వేడుకలు కళాశాల ప్రాంగణంలో ఉత్సాహంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతా విజయులురెడ్డి, మరియు తిరుమల తిరుపతి దేవస్థానం రిటైర్డ్ ఏఈ జి.వి. మునికృష్ణయ్య హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అన్నపూర్ణ శారద వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డాక్టర్ విజయులురెడ్డి, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. జి.వి. మునికృష్ణయ్య విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం విద్యాపరంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, సాహిత్య మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన వారికి, క్రీడలు మరియు ఆటలలో ప్రతిభ చూపిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. నృత్యాలు, పాటలు, నాటికలు వంటి వివిధ ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో పాటు దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందరి సమష్టి కృషితో ఈ వేడుక ఎంతో విజయవంతంగా ముగిసింది. విద్యార్థులు తమ సీనియర్లకు వీడ్కోలు పలుకుతూ భావోద్వేగంతో కనిపించారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**డి ఆర్ ఓ నరసింహులు**





తిరుపతిటౌన్, ఏప్రిల్ 19,మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందనీ ప్రతి ఒక్కరు భాగస్వామ్యంతో కావాలని డిఆర్ఓ నరసింహులు తెలిపారు. శనివారం ఉదయము స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు డిఆర్ఓ నరసింహులు కలెక్టర్ లోని జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

డి ఆర్ ఓ మాట్లాడుతూ..స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రతి ఒక్కరు కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడవ శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ అనే ప్రధాన అంశంతో ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టరేట్లోని ప్రతి కార్యాలయంలో అన్ని పరిసరాలను, ఫైలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ వేస్ట్ సేకరణ (ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ) ప్రధానాంశం అని తెలిపారు. అన్ని కార్యాలయాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను, చెత్త,ఇతర వ్యర్థాలను రీసైక్లింగ్ చేయాలి అని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతను పాటించే విషయంలో అందరు భాగస్వాములు కావాలని తెలిపారు.

జిల్లా అధికారులు సిబ్బంది తో కలిసి డిఆర్ఓ స్వచ్ఛంద గురించి అందరూ చేత ప్రతిజ్ఞ చేయించారు.

# కాలయాపన వల్లే చిరుత మృతి



**ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యమే కారణం**

**రైతులపై కేసు దారుణం**


**న్యాయంపై పవన్ కళ్యాణ్ దృష్టికి**

**జనసేన పార్టీ నేత గంగారపు రామదాస్ చౌదరి**



మదనపల్లి/ కురబలకోట, ఏప్రిల్ 19, మనం న్యూస్ :మదనపల్లి రూరల్ మండలం, పొన్నూటిపాలెం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉచ్చుకు తగులుకొని మృతి చెందిన చిరుత పులి విషయంలో ముమ్మాటికి ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యమే కారణంగా కనిపిస్తోందని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి అన్నారు. శనివారం చిరుత పులి మృతి విషయంలో ఎలాంటి సంబంధం లేని రైతులు కే. రెడ్డెప్ప రెడ్డి, కే. వెంకటరమణారెడ్డి, డి గంగాధర్ లను కేసులో ఇరికించడం సరికాదన్నారు. రైతుల అరెస్టు విషయంలో రైతుల బంధువులు, గ్రామస్తులతో కలిసి ముందుగా ఫారెస్ట్ రేంజర్ ప్రసాద్ రావుతో చర్చించారు. చిరుత పులి చనిపోయింది రైతుల పొలాల్లో కాదని, అటవీ శాఖ పరిధిలో ఉన్న చెట్ల పొదల్లో ఉచ్చుకు ఇరుక్కొని మృతి చెందిందని ఎఫ్ ఆర్ ఓ దృష్టికి రాందాస్ చౌదరి తీసుకువచ్చారు. ఉచ్చులో ఇరుక్కున్న చిరుత పులిని చూసి రైతులే దానిని కాపాడేందుకు ఉదయం 7:30 గంటలకు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారని ఫారెస్ట్ రేంజర్ కు తెలియజేశారు. మదనపల్లిలో ఉన్న ఫారెస్ట్ అధికారులు చిరుత పులి చిక్కుకున్న ఘటన స్థలానికి 10 గంటలకు చేరుకున్నట్లు చర్చించారు. దానిని మత్తు ఇంజక్షన్ ఇచ్చి కాపాడాల్సిన అధికారులు చాలాసేపు నిర్లక్ష్యం చేశారని గుర్తు చేశారు. తన వెంట తెచ్చుకున్న తుప్పు పట్టిన తుపాకులను సరి చేసుకోవడానికి సమయం సరిపోయిందని, సుమారు ఎనిమిది గంటల పాటు ఆకలితో అలమటించిన గర్భంతో ఉన్న ఆడ చిరుత చనిపోయిందని రాందాస్ చౌదరి ఫారెస్ట్ రేంజర్ వద్ద ఆగ్రహం చెందారు. ఉభయగోదావరి జిల్లాలో అడవులు, కొండలు లేవని, ఆ ప్రాంతాల్లో వన్యమృగాలు లేనందున ఫారెస్ట్ అధికారులకు గన్ లు, మత్తు ఇంజక్షన్ ఇచ్చే వెపన్స్ అవసరం లేదన్నారు. అయితే మన ప్రాంతమైన తిరుపతి, భాకరాపేట, రాయచోటి, హార్సిలి హిల్స్, బోయకొండ, తవళం వంటి ప్రముఖ అటవీ ప్రాంతాలు దగ్గరలో ఉన్నాయన్న విషయాన్ని గుర్తించాలన్నారు. నిత్యం ఈ ప్రాంతంలో వన్యమృగాలు, అడవి పందులు సంచారం చేస్తుంటాయని తెలియజేశారు. అటవీ శాఖ అధికారులు ఉచ్చులో పడిన చిరుత పులిని కాపాడేలా అధునాతనమైన యంత్ర సామాగ్రితో మత్తు ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు నిలబెట్టేవారని చర్చించారు. నిర్లక్ష్యమంతా అటవీ శాఖ అధికారులుదేనని, ఇందులో ఏ మాత్రం రైతులకు సంబంధం లేదని రాందాస్ చౌదరి సూచించారు. ఎఫ్ ఆర్ ఓ తో వారు చర్చలు జరిపిన తర్వాత ఫారెస్ట్ కార్యాలయం వద్ద బాధిత కుటుంబీకులు సోమశేఖర్ రెడ్డి, మొరంపల్లి దర్శన్ రెడ్డి, శ్రావణి, హర్షవర్ధన్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జనసేన పార్టీ నాయకులు జంగాల శివరాం, సనావుల్లాతో కలిసి రాందాస్ చౌదరి నిరసన చేపట్టారు. పొన్నేటిపాలెం గ్రామ పొలాల వద్ద చిక్కుకున్న చిరుతను ప్రాణాలతో కాపాడే అవకాశం ఉన్నా అటవీ శాఖ అధికారుల వైఫల్యంతో ఒక వన్య మృగాన్ని పోగొట్టుకోవాల్సిన వచ్చిందని అభిప్రాయపడ్డారు. ఈ ఘటనలో వైఫల్యం అంతా ఫారెస్ట్ అధికారులదేనని, ఇందులో అమాయకులైన రైతులకు సంబంధం లేదని అర్థం అవుతోందన్నారు. రెడ్డప్పరెడ్డి, వెంకటరమణారెడ్డి గ్రామంలో పెద్ద రైతులని, వారిని అనవసరంగా చిరుత పులి మృతి కేసులో ఇరికించి రిమాండ్ కు పంపడం దారుణమన్నారు. రైతులకు ఈ కేసుకు సంబంధించి న్యాయం చేయాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను రైతుల కుటుంబీకులతో కలిసి ఈనెల 21న పవన్ కళ్యాణ్ ను కలుస్తున్నట్లు చెప్పారు. సోమశేఖర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, శ్రావణి మాట్లాడుతూ వయసు పైబడిన రెడ్డెప్ప రెడ్డి, వెంకటరమణారెడ్డి లకు చిరుత పులి మృతి విషయంలో ఎలాంటి సంబంధం లేదని తెలియజేశారు. అప్స్కాండెట్ అని ఎఫ్ఐఆర్ లో రాసి అక్రమంగా కేసు పెట్టి, అరెస్టు చేయడం దారుణమన్నారు. అక్కడ ఉన్న రైతులు ఉచ్చులో చిక్కుకున్న చిరుతకు ఆహారం, నీళ్లు ఇస్తామని ఎంత చెప్పినా అటవీ శాఖ అధికారులు ఒప్పుకోలేదన్నారు. గర్భంతో ఉన్న చిరుత పులి భీకరంగా అరుస్తూ ఆకలితో అలమటించి చివరకు చనిపోయిందని తెలియజేశారు. ఈ ఘటనలో సంబంధంలేని రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ కేసులో మొదటి నిందితులు ఫారెస్ట్ అధికారులేనని వారు పులి సంరక్షణ గురించి పట్టించుకోలేదన్నారు

## ఇంటి దొంగ అరెస్ట్
## 82 గ్రాములు బంగారు ఆభరణాలు స్వాధీనం.



తిరుపతి రూరల్, ఏప్రిల్ 19 (మనం న్యూస్) తిరుపతి రూరల్ మండలం, పుదీపట్ల పంచాయతీ బ్యాంకు కాలనీలో చోరీచేసిన ఘనుడు. నమ్మకస్తుడుగా ఉంటూ యజమాని వద్ద డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ ఇంటికి కన్నం. ఇంటిలోని ఉన్న నగలు మాయమవడంతో పోలీసులు ఆశ్రయించిన కిరణ్ కుమార్ దంపతులు. చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై షేక్షావలి డ్రైవర్ నగలు అపహరించాడని తేల్చేసిన వైనం. నిందితుడు దినేష్ వద్ద నుండి 82 గ్రాములు నగలు స్వాధీనం. దినేష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు వెల్లడించిన తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు.

## "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహించిన తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి



తిరుచానూరు, ఏప్రిల్ 19 (మనం న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పిలుపుమేరకు ప్రతి మూడవ శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న "స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది కలిసి శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసు ప్రధాన కార్యాలయంలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించి పరిసరాలు పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు సాయినాథ చౌదరి, జగన్మోహన్ రెడ్డి, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, దామ సాయి రాయల్, దిలీప్ రాయల్, పంచాయతీ కార్మికులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ డీఎంహెచ్వో.



చౌడేపల్లి ఏప్రిల్ 19 మనం న్యూస్: జిల్లా ఆరోగ్యశాఖ అదనపు వైద్యాధికారి డాక్టర్ వెంకటప్రసాద్ చౌడేపల్లి ఆరోగ్య కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు లేప్రోసి టి బి మరియు హెచ్ఐవి కేసుల గురించి ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు టి బి వ్యాధిగ్రస్థులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు స్పర్శ లేని తెల్లమచ్చలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా పరీక్ష చేయిచుకోమన్నారు. కుష్ఠు వ్యాధిగ్రస్థులకు ఉచితంగా ఎం సి ఆర్ అంగవైకల్యం ఉన్న వాళ్లకు శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు గర్భిణీ స్త్రీలకు, టి బి కేసులకు హెచ్ఐవి పరీక్ష తప్పనిసరిగా చేయమన్నారు. అన్ని ఇండికేటర్లు100 శాతం సాధించాలన్నారు టి బి మరియు సికిల్ సెల్ టెస్టులు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

## టపాకాయల గోడౌన్ లలో తనిఖీ.




చౌడేపల్లి ఏప్రిల్ 19 మనం న్యూస్బీ పట్టణంలోని పలు టపాకాయల గోడౌన్లను పోలీసు రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు ఎస్సై నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని శబరి కృష్ణయ్య శంకర్రావు టపాకాయల గోడౌన్లను తనిఖీ చేసి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు గోడౌన్ దారులకు సూచించారు ఆర్ఐ భారతి వీఆర్వో శ్రీపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ అనుమతి రాగానే నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తాం.

**ఎమ్మెల్యే అధిమూలం.**




బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 19,మనం న్యూస్. నిరుపేదలకు ప్రభుత్వ అనుమతి రాగానే ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అధిమూలం హామీ ఇచ్చారు. మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నెలకు పైగా ఇళ్ల స్థలాల కోసం ధర్నా చేస్తున్న కనమనం బేడుగ్రామస్తుల శిభిరాన్ని శనివారం ఎమ్మెల్యే అధిమూలం సందర్శించారు. గ్రామస్థులతో, రెవిన్యూ అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జి వో రాగానే అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ధర్నా విరమించాలని కోరారు. తహసీల్దార్ శ్రీదేవి చేతుల మీదుగా నిమ్మరసం ఇచ్చి దీక్ష ను విరామంప చేశారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు రమేష్ బాబు, కార్తీక్ నాయుడు, మునిచంద్రనాయుడు, సిపిఐ నాయకులు చిన్నిరాజా, కత్తి ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేకులు కూలి ఇద్దరికీ గాయాలు



పుంగనూరు ఏప్రిల్ 19 మనంన్యూస్: పుంగనూరులో నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. దాదాపు రెండు గంటల పాటు వడగాళ్లతో ఉరుములు మెరుపులు గాలితో కూడిన వర్షం పడింది అయితే నేతగుట్లపల్లి కి చెందిన రామన్న రేకుల ఇంటిలో తన భార్య పిల్లలతో నివాసం ఉంటున్నాడు. సాయంత్రం నుంచి తీవ్రమైన గాలులతో కూడిన వర్షం రావటంతో ఇంటి పై ఉన్న రేఖలు పైపులు గాలిలోకి ఇంట్లో ఉన్న రమణ భార్య చంద్రకళ(35), అతని కుమారుడు పూర్ణ కుమార్ (15) లపై పడ్డాయి దీంతో వారికి గాయాలు అయ్యాయి..

## రైతులకు అందుబాటులోకి మార్కెట్ యార్డ్






సోమల ఏప్రిల్19 మనం న్యూస్: సోమల మార్కెట్ యార్డును రైతులకు అందుబాటులోకి తెస్తానని మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కే శ్రీనివాసులు నాయుడు అన్నారు. శనివారం యార్డును సందర్శించిన ఆయన మాట్లాడుతూ రైతులు నాయకుల సమక్షంలో త్వరలో కమిటీ ప్రమాణ స్వీకారం చేస్తానని తెలిపారు. యార్డ్ నిర్మాణం కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేసి మే మొదటి వారంలో రైతులకు అందుబాటులోకి తేవాలని కోరారు. విద్యుత్ అధికారులు వెంటనే మార్పిడికు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. రైతులకు సకల వసతులు కల్పించడానికి టిడిపి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ సరళ కుమారి కాంట్రాక్టర్ ఆదినారాయణ రెడ్డి ట్రాన్స్కో ఏఈ మహేందర్ రెడ్డి ఎల్ఐ చిన్నప్పరెడ్డి తెదేపా మండల పార్టీ ఉపాధ్యక్షులు పిఎం మల్లికార్జునయ్య తెలుగు యువత అధ్యక్షులు మహేంద్ర బాబు సింగిల్ విండో అధ్యక్షులు శివ శంకర్ నాయకులు అడుసుపల్లి మణి మేటిమంద శ్రీనివాసులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువలు కప్పి పూలమాలతో సన్మానించారు.

## చెత్త నుండి సంపద సృష్టించాలి. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి ఏప్రిల్ 19, మనం న్యూస్.చెత్త నుండి సంపద సృష్టించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు.పట్టణంలోని భాస్కర్ పేట లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ నగరాల నిర్వహణతో చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర కల సహకారం అవుతుందని,చెత్తను సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గిరి, టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, అన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ విన్నర్ రవి, చెంచయ్య నాయుడు, పేట బాలాజీ రెడ్డి, నాగరాజు, ఎమ్మెస్ రెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర గుడి పాడు పాఠశాల విద్యార్థులను ముచ్చివోలు పాఠశాలకు తరలించవద్దు.



శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 19,మనం న్యూస్. మండలం లోని ఎర్రగుడిపాడు ప్రాథమిక పాఠశాల నుంచి మూడు నాలుగు ఐదు తరగతులను ముచ్చివోలు ప్రాథమిక పాఠశాలకు తరలించడం తగదని తల్లిదండ్రుల కమిటీ చైర్పర్సన్ గురువమ్మ తల్లిదండ్రులు కమిటీ సభ్యులు శనివారం మండల విద్యాశాఖ అధికారి భువనేశ్వరికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నుండి మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ముచ్చివోలు ప్రాథమిక పాఠశాలకు వెళ్లాలంటే కష్టతరమని చెరువు గట్టుమీద సుమారు ఒకటిన్నర కిలోమీటర్లు చిన్నపిల్లలు వెళ్లాలంటే ప్రమాదకరమని వారు పాఠశాలలో సమావేశం నిర్వహించి తీర్మానించారు. కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్ కో కన్వీనర్ రామచంద్రయ్య తల్లిదండ్రుల కమిటీ సభ్యులు శేఖర్ గంగాధర్ లతా జ్యోతి లలిత రంగమ్మ నేలమ్మ తదితరులు పాల్గొని చిన్న పిల్లల భద్రత దృష్ట్యా మూడు నాలుగు ఐదు తరగతులను ఎర్రగుడిపాడు ప్రాథమిక పాఠశాలలో ఉంచాలని అభ్యర్థించారు వినతిపత్రం సమర్పించారు.

## నేడు తిరుపతి జిల్లా టెన్నికాయిట్ నూతన కార్యవర్గం ఎన్నికలు

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎన్.వి.సత్యనారాయణ**



తిరుపతి : ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియేషన్ ద్వారా తిరుపతిలో నూతన జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఏర్పాటు చేయుటకు గాను ఆదివారం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎన్.వి.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎన్.వి.సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ విభజన తర్వాత నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో టెన్నికాయిట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం కోసం ఈనెల 20 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక కలశం బిల్డింగ్ దగ్గర ఉన్న అను ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నందు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసేందుకు నమోదు చేసుకున్న టెన్నికాయిట్ మండల సంఘాలు ఉదయం 10 గంటలకు కలశం బిల్డింగ్ వద్ద ఉన్న అను ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వద్దకు చేరుకుని ఎన్నికలలో పాల్గొనాలని ఆయన తెలియజేశారు.

## సత్యవేడు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సత్కారం.




సత్యవేడు,ఏప్రిల్ 19,మనం న్యూస్. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మండల వ్యవసాయ అధికారులు ఘనంగా సత్కరించారు.శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రయ్య,గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి సలీం భాష,సహాయకకార్యదర్శి అనిల్ కుమార్ తదితరులను మండల వ్యవసాయ అధికారి మురళి,సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్ రుద్రయ్య ఘనంగా సత్కరించారు.పూలమాలవేసి సాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది.

## రాష్ట్ర బిసీ సమావేశంలో సోమల నేతలు



సోమల ఏప్రిల్19 మనం న్యూస్: విజయవాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ రాష్ట్ర బీసీ సమావేశానికి సోమల మండలం నుంచి నాయకులు తరలి వెళ్లారు చింతల వారి పల్లెకు చెందిన వెంకటరమణ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు అలాగే కందూర్ కు చెందిన లక్ష్మీపతి రెడ్డి పుంగనూరు నియోజకవర్గ బీసీ సెల్ ప్రెసిడెంట్ గా నియమించారు ఈ నేపథ్యంలో విజయవాడలో నిర్వహించిన బీసీ సమావేశంలో పాల్గొని పార్టీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన విది విదానాలపై వివరించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ కలిశారు.

## వేసవికి అనుగుణంగా చలివేంద్రాలు




సోమల ఏప్రిల్ 19 మనం న్యూస్: వేసవి కాలానికి అనుగుణంగా మండలంలో పలుకూడల్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి శుద్ధి జలం అందజేస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ నారాయణ పేర్కొన్నారు. శనివారం సోమల ఆర్టీసీ బస్టాండ్ నందు చలివేంద్రాన్ని ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని ప్రధాన కూడళ్లు ప్రభుత్వ కార్యాలయాలు సచివాలయాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు శుద్ధి జలం అందుబాటులో ఉంచుతామని ఈ అవకాశాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయశంకర్ స్థానిక నాయకులు మల్లికార్జునయ్య శివశంకర్ వరదం మహేంద్ర బాబు ఏపీవో షౌకత్ అలీ పంచాయతీ బిల్ కలెక్టర్ ఫయాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ బాషా హత్య పై జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు



కుప్పం ఏప్రిల్ 19 మనం న్యూస్ద: కుప్ప మున్సిపాలిటీకి సంబంధించిమహుబాబు బాషాను హత్య చేసిన రెమోను అరెస్టు చేశామనిరెమో అనే వ్యక్తి పై అనేక కేసులు ఉన్నాయనిరెమో అనే వ్యక్తి కారులో అతివేగంతో వెళ్లారని, మహబూబ్ బాషా చెప్పడంతో రెమో మహబూబ్ బాషా పై దాడి చేశాడుకుప్పంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామనిరెమో పై ఎక్సైజ్ కేసులు అధికంగా ఉన్నాయనిఎవరైనా కుప్పం నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదనిఇప్పటికీ కుప్పం నియోజకవర్గంలో గంజాయి రవాణాను అరికట్టామని ఎస్పీ తెలిపారు

## చెక్కునత్తం లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో చెక్కునత్తం మణి

కుప్పం ఏప్రిల్ 19 మనం న్యూస్: కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ లో స్వచ్ఛ




ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చెక్కునత్తం మణి,పార్టీ అధ్యక్షులు మునిరత్నం,రామప్ప, పంచాయతీ కార్యదర్శి మురళి, రవి, కృష్ణప్ప, మాదేశ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామలింగేశ్వర స్వామి కుంబాభిషేకం నిర్వహణ పై సమావేశం



కుప్పం ఏప్రిల్ 19 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కె8 సంబంధించి రాధాకృష్ణ రోడ్డులో నెలకొని ఉండు రామలింగేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేకం నిర్వహణపై కుప్పం. హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సుజ్ఞానంద ఆశ్రమంలో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. మే నెలలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేకం నిర్వహణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. 40 సంవత్సరాల శ్రీరాముని దేవాలయానికి జరుగుతున్న కుంభాభిషేకానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సభ్యులు తెలిపారు. అదేవిధంగా హనుమాన్ శోభాయాత్ర సనాతన ధర్మం గొప్పతనాన్ని హిందువులు అర్థం చేసుకునే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసి హిందూ ఐక్యతను చాటుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు.

## రాయచోటి మున్సిపల్ కమిషనర్కి సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



రాయచోటి ఏప్రిల్ 19 మనం న్యూస్: అన్నమయ్య జిల్లా జాతి బీసీ రాయచోటి మున్సిపల్ కమిషనర్ కి సంక్షేమ సంఘం కమిటీ కార్యవర్గం మరియు సభ్యులు అందరూ కలిసి రాయచోటి మున్సిపల్ కమిషనర్ కి వారు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానం చేయడం జరిగినది.బీసీ సంఘం వారు దేశ నాయకుల విగ్రహాల శుభ్రతకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ ని అడిగిన వెంటనే ఒప్పుకొని మరుసటి రోజు నుంచి ఆ కార్యక్రమంకీ శ్రీకారం చుట్టినారు సంఘ నాయకులు ప్రజా ప్రతి నిధులు వారినీ ఎంతగానో ప్రశంసచించి కృతజ్ఞతలు తెలియజేసి నారుడి పద్మ యాదవ్ అన్నమయ్య జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మరియు సంఘ కార్యవర్గ కమిటీ

## ఘనంగా తెట్టు శ్రీ పాలేటి గంగమ్మ జాతర



కురబలకోట, ఏప్రిల్ 19, మనం న్యూస్ : కురబలకోట మండలం, తెట్టు శ్రీ పాలేటి గంగమ్మ తల్లి జాతర మహోత్సవం 19 వ తేదీ పగలు తిరుణాలకు భక్తులు పోటెత్తారు. గ్రామ దేవత జాతరకు వేలాదిగా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ ధర్మకర్త పూజారి అంజి తెలియజేశారు. జాతరను దిగ్విజయంగా జరిపించినందుకు పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయితీ శాఖ, కురబలకోట మండల డెవలప్మెంట్ అథారిటీ శాఖల అధికార యంత్రాంగానికి పూజారి అ%శీ%జి, పూజారి రమణ కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం రోజున నాలుగు గంటల నుండి కల్లిపాటు కార్యక్రమం మండ్యం వారిపల్లి భక్తాదులచే జరిపించారు. తదుపరి అమ్మవారిని తెట్టు హరిజనవాడ మరియు తెట్టు ఊరు నందు రాత్రి ఊరేగింపు నిర్వహించారు. గుడి దగ్గర మూడవ రోజు అన్న సంతర్పణ కార్యక్రమం జరిగినదని తెలియజేశారు.

## జనసేన ఆధ్వర్యంలో మాజీ మంత్రి రోజా దిష్టి బొమ్మ దగ్గదం.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19,మనం న్యూస్. జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జి వినుత ఆధ్వర్యంలో శనివారం మాజీమంత్రి, వైసిపీ నాయకురాలు ఆర్ కె. రోజా కి చెప్పుల మాల వేసి, దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మొన్న తిరుపతిలో మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ అబ్బాయిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ పట్టణం లోని పెళ్లి మండపం సెంటర్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రోజా దిష్టి బొమ్మ కి చెప్పుల మాల వేసి, బొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో నాయకులు కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, తోట గణేష్, చిన్న తోటి నాగరాజు, చంద్ర శేఖర్ రావు, లక్ష్మి, రాజ్య లక్ష్మి , నితీష్, వెంకట రమణ యాదవ్ , లక్ష్మణ్ యాదవ్, శీను , వినోద్ , లక్ష్మణ్ , మహేష్, సురేష్, దుమ్ము, దినేష్ తదితరులు పెద్ద ఎత్తున నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రజల వేలిముద్రతో చిత్రాన్ని చిత్రీకరించిన పూరి ఆర్ట్స్



కుప్పం ఏప్రిల్ 19 మనం న్యూస్కుప్పం సంబంధించినారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా కంచర్ల శ్రీకాంత్ గారి అద్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు గారే కుప్పం ప్రజలకి ఉన్న ఏకైక ఆస్థి అని తెలియజెప్పడానికి వినూత్నంగా కుప్పం ప్రజల థంబ్ ఆర్ట్ (వేలి ముద్రలతో ) తో చిత్రాన్ని చిత్రీకరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు కుప్పం ప్రజలు. దీనికి కుప్పం ఆర్టిస్ట్ పూరి ఆర్ట్స్ , సాయి సతీష్ , లోకేష్ సహకారం తో ఈ కార్యక్రమం చేపట్టారు అని తెలియజేసారు

## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వామ్యం కావాలి.

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.**




శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19,మనం న్యూస్.స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ నగరాల నిర్వహణతో చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర కల సాకారం అవుతుందని,చెత్తను సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తరలించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు విజయకుమార్, చెంచమ నాయుడు,ఆర్డీఓ బానుప్రకాష్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ గిరి,అధికారులు పాల్గొన్నారు.

## సీఎం జన్మదిన వేడుకను విజయవంతం చేయండి.

బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 19,మనం న్యూస్. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకను విజయవంతం చేయాలని మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుధాకర్ నాయుడు కోరారు. టీడీపీ నాయకులు,కార్యకర్తలు, నందమూరి,నారావారి అభిమానులకు కూటమి నాయకులకు ఆయన ఆహ్వానం పలికారు.ఆదివారం ఉదయం 10 గంటలకు బుచ్చినాయుడు కండ్రిగ ఆర్టీసీ బస్టాండ్ వద్ద తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులురాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75 జన్మదిన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని కార్యక్రమానికి నాయకులు,ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## రౌడీ షీటర్ రెమో చేతిలో హత్యకు గురైన మహబూబ్ బాషా కుటుంబ సభ్యులను పరామర్శించిన

**ప్రభుత్వ విప్ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



కుప్పం ఏప్రిల్ 19 మనం న్యూస్కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించిమహబూబ్ బాషా కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ మరియు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్మహబూబ్ బాషా కుటుంబ సభ్యులకు అండగా ఉంటామనిమహబూబ్ బాషాను హత్య చేసిన రౌడీషీటర్ ను కఠినంగా శిక్షించాలని కుటుంబస్తులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారుఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు మరియు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.